
దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా

అంబేడ్కర్‌కు ఘన నివాళి

- వాడవాడలా జయంతి వేడుకలు
- ర్యాలీలు, అన్నదానాలు
- ఆయన సేవలను కొనియాడిన నేతలు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ ప్రదాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం జనగామ బస్టాండు చౌరస్తాలో జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నితిన్ పండేరి చేతన్, ఆర్డీవో గోపిరాం జ్యోతి ప్రజ్వలన గావించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభాశాలి అంబేడ్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పార్నంది వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది అంబేడ్కర్ కృషి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలు కడుపునిండా భోజనం చేయాలని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నరకం బియ్యం పంపిణీ కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి భోజనం చేయడం జరిగిందని, వారి కుమారుడు ఉన్నత విద్య అభ్యసించడం అంబేడ్కర్ రచనలే కారణమన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం, స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. అనంతరం సహపంక్తి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, భానోతు ధర్మభిక్షం, కన్నారపు శివశంకర్, బొట్ల శేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, గజ్వెల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. స్థానిక 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మిద్దెపాక స్టాలిన్, నర్సింగరావు, ఊడుగుల కిష్టయ్య, మంతపురి ప్రకాష్, గాదెపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. జనగామ లోని ఉమాపతిభవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లనాగుల రాజు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, అంకుశావళి, బి.లక్ష్మయ్య, వజ్రయ్య, రాజేంద్రకుమార్, బానోతు వెంకన్న, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో


స్టేషన్ ఘన్‌పూర్‌లో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం

పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కళ్యాణం లింగం, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, వెంకటేష్, గంగరబోయిన మల్లేశ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేశ్ యాదవ్ ఆధ్వర్యంలో వడ్లకొండ, చీటకోడూరు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్క ఉపేందర్ గౌడ్, బండారు తిరుపతి, నామాల మహేందర్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి చెందిన గజ్జి మధు అనే వ్యాపారి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, అంబేద్కర్‌నగర్, సంజయనగర్ చమన్ మొదలగు ప్రాంతాలలో పేదలకు బట్టలు పంపిణీ చేసి అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి, ముఖ్య సలహాదారులు వంగ భీమ్‌రాజ్, చిక్కుడు నాగేష్, కాగితాల సాయి ప్రణవ్, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. హమ్‌సాధ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యాకూబ్ పాషా, సలీమ్, జహంగీర్ హుస్సేన్, షకీల్, గులాంభాయ్, జమాల్ షరీఫ్, రామకృష్ణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అకాల వర్షం వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పెంబర్తి, సిద్దెంకి, ఎల్లంల గ్రామాలలో అకాల వర్షం వలన దెబ్బతిన పంట పొలాలను సోమవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన అన్నదాతల జీవితాలను అతలాకుతలం చేసిందన్నారు. పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వలన రైతులకు కంటనీరే మిగిలిందన్నారు. వ్యవసాయ

మిగతా 8వ పేజీలో...


ప్రమాద స్థలిలో సహాయ చర్యలు చేబడుతున్న పోలీసులు

పుణ్యక్షేత్రానికి వెళ్తొస్తూ..

- రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృత్యువాత
- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- హైవేపై లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు
- బాధితులంతా ఒకే కుటుంబానికి చెందినవారు
- హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రప్రదేశ్ వాసులు
- కాళేశ్వరం దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం
- స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవపూర్ వద్ద ఘటన


కారులో ఇరుక్కున్న శ్రీను మృతదేహం

7


రమణకుమారి మృతదేహం


అనూష మృతదేహం

నష్టపరిహారం అందేలా చూస్తాం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి


దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అకాల వర్షం వలన నష్టపో యిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం చెల్లించేలా కృషి చేస్తానని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, ఎల్లంల గ్రామాలలో అకాల వర్షం వలన దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. జిల్లా అధికారులు అకాల వర్షం వలన జరిగిన నష్టంపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. రైతులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి నష్టం పరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, నాయకులు డాక్టర్ రాజమౌళి, నిమ్మతి మహేందర్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, బండ సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం...అన్నదాతకు తీవ్ర నష్టం


జనగామ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం అన్నదాతకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వర్షంతో జనగామ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం కుప్పల కిందకు పెద్ద ఎత్తున వర్షపు నీరు చేరి ధాన్యం తడిసింది. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రంలో ధాన్యం కుప్పల కిందకు నీరు చేరింది. సీసీ కల్లాలు కావడంతో వర్షపు నీరు నిల్వ ఉండడంతో సోమవారం మోటర్ల సాయంతో నీటిని బయటకు తోడారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు తంటాలు పడ్డారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఉద్రిక్తత

- దయాకర్‌రావును అడ్డుకున్న పోలీసులు
- బీఆర్ఎస్ హయాంలో విగ్రహ ఏర్పాటు
- అప్పట్లో నిలిచిన ఆవిష్కరణ
- జనగామ జిల్లా దేవరుప్పులలో ఘటన


విగ్రహ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని చౌరస్తావద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సందర్భంగా ఇటు పోలీసులు, అటు బీఆర్ఎస్ దళిత నాయకుల మధ్య తోపులాట జరిగింది. చివరకు దళిత నాయకులు విగ్రహాన్ని ఆవిష్కరించడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. వివరాల్లోకి వెళితే.. రెండేళ్ల కిందట మండలకేంద్రంలోని చౌరస్తావద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు అప్పటి మంత్రి దయాకర్‌రావుతో పాటు మరికొంత మంది బీఆర్ఎస్ నాయకులు విరాళాలు అందించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన దళిత సంఘాల ప్రతినిధులు విగ్రహ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే విగ్రహాన్ని ఆవిష్కరించాల్సి ఉండగా, చిన్న చిన్న కారణాల వల్ల వాయిదా పడింది. ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడం, రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు తదితర కారణాలతో విగ్రహ ఆవిష్కరణ నిలిచిపోయింది. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు కమిటీ నిర్ణయించింది. ఇందుకు దయాకర్‌రావును


దేవరుప్పులలో పోలీసులు, దళితుల మధ్య తోపులాట

ఆహ్వానించగా ఆయన అంగీకరించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం మొదలు పెట్టారు. ఇంతలో దయాకర్‌రావు ఆవిష్కరించవద్దని ప్రొటోకాల్ విస్మరించడం సరికాదని, దళిత సంఘాల ప్రతినిధులు మాత్రమే ఆవిష్కరించాలని, ఒకవేళ దయాకర్‌రావు ఆవిష్కరిస్తే అందరిపై కేసులు పెడతామని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య చెప్పారు. ఇందుకు అంగీకరించిన దళిత సంఘాల ప్రతినిధులు.. ఆవిష్కరణ ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ క్రమంలో సోమవారం ఉదయం అంబేద్కర్ విగ్రహాన్ని వద్దకు భారీ సంఖ్యలో పోలీసులు చేరుకున్నారు. మరో వైపు పెద్ద ఎత్తున్న దళితులు జైభీం జెండాలు, డప్పులు, మహిళల కోలాటాల మధ్య

మిగతా 8వ పేజీలో...

రాజ్యాంగ ప్రదాతకు జేజేలు



హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు

- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- బాబా సాహేబ్ ప్రపంచ మేధావి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వడ్డేపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ దేశాలు గర్వించే మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అందించి అన్ని వర్గాల వారికి హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను సమాజంలోని ప్రతీ ఒక్కరు కొనసాగించాలని కోరారు. అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమెతో పాటు మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్‌పూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కే ఆర్. నాగరాజు, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రుపాష, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మార్పీఎస్ జాతీయ నేత మంద కుమార్ మాదిగతో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తమకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా అవకాశాలు లభించాయని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలతో పాటు సామాజిక, ఆర్థిక, సమసమాజం నిర్మించాలని ఆకాంక్షించారు. రాజ్యాంగం గొప్ప తనాన్ని, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లోని చివరి ఇంటి వరకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సమాజానికి గొప్ప సందేశాన్ని ఇచ్చిన దిక్సూచి లాంటి మహనీయుడని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మార్తినేని ధర్మారావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెల శోభారాణితోపాటు బీఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజేందర్, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్‌ఖన్నా, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లంపెల్లి షడ్రక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నేతలు మేరుగు శివ, మండల సమ్మయ్య తదితరులు సైతం వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



పూలమాలలతో మునిగిన హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం



వరంగల్ కాశిబుగ్గ సెంటర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ



అంబేద్కర్ ఆశయాల మేరకే పాలన

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- కాశిబుగ్గలో ఘనంగా బాబా సాహెబ్ జయంతి

గిర్మాజిపేట, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గ జంక్షన్‌లో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్యశారద, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మంత్రి కొండా సురేఖ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అంబేద్కర్.. భారత రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ఆయన అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే సర్వోన్నత రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. అంబేద్కర్ జయంతి రోజున సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ జీవోను జారీ చేశారని, ఇది అంబేద్కర్ ఆశయాల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇదే అంబేద్కర్‌కు అసలైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ 'జైభీమ్.. జై సంవిధాన్.. జై భారత్' కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని తయారు చేసేందుకు పునరంకితం అవుదామని అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. అంబేద్కర్ సూచించిన మార్గం ఎల్లప్పుడూ మనకు ఆదర్శనీయమని అన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించిన అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజు, మీసాల ప్రకాష్, కార్పొరేటర్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, దళిత సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆకేరు ఇలా.. రాకపోకలు ఎలా..?

- పూర్తి స్థాయిలో వాడుకలోకి రాని వాగు బ్రిడ్జి
- దారి లేక పొలాలకు పోయేందుకు ఇబ్బందులు
- పూర్తి చేయాలని అధికారులకు రైతుల విజ్ఞప్తి



ల్యాబర్తిలో ఆకేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి, గత వర్షాకాలంలో పరిస్థితి (ఫైల్)



పొలాల నుంచి రహదారి లేకపోవడంతో నిరుపయోగంగా కనిపిస్తున్న బ్రిడ్జి

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ల్యాబర్తి గ్రామ ఆకేరు వాగుపై రూ. కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని నిరుపయోగంగా వదిలేశారు. బ్రిడ్జికి పూర్తిస్థాయిలో దారిని నిర్మించకపోవడంతో వేసవి కాలంలో తప్ప, వర్షాకాలంలో ఆ బ్రిడ్జిపై నుంచి పోయే విధంగా లేదు. ఇరు వైపులా ఇంకా భూసేకరణ చేయకపోవడంతోనే ఈ పరిస్థితి ఎదురైంది. నామమాత్రంగా మట్టిని పోసి చేతులు దులుపుకోవడంతో, గతేడాది కురిసిన భారీ వర్షాలకు ఆ మట్టి కూడా కొట్టుకుపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. గ్రామం నుంచి తమ వ్యవసాయ పొలాలకు వెళ్లాల్సిన రైతులు ఇంకా నీటిలో నుంచి వెళ్లడంతో, బ్రిడ్జి నిర్మించి ఎవరికి లాభమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపయోగంగా బ్రిడ్జి

మండలంలోని ల్యాబర్తి గ్రామంలో ఉన్న ఆకేరు వాగుపై ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో దాదాపు రూ.14 కోట్లతో సుమారు ఐదేళ్ల కిందట బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. గతేడాది చివరిలో ఈ బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి. కానీ, బ్రిడ్జికి ఇరుపక్కల ఉన్న వ్యవసాయ భూములను సేకరించి రహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయలేదు. గ్రామానికి కలుపుతూ రహదారిని నిర్మించి బ్రిడ్జి వరకు పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ మధ్యలో వదిలేశారు. భూముల సేకరణలో కూడా పెద్దగా ఇబ్బందులు లేవని స్థానికులు చెపుతున్నారు. రెండు వైపులా అసైన్డ్ భూములే ఉన్నాయని, వాటిని సేకరించేందుకు ఇబ్బందులు తలెత్తవని అభిప్రాయపడుతున్నారు. కొంత పట్టాభూములు ఉన్నా.. ప్రభుత్వం తలుచుకుంటే రైతులకు నష్టపరిహారం చెల్లించి బ్రిడ్జి రాకపోకల మార్గాన్ని సుగమమం చేయవచ్చని చెపుతున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు

ల్యాబర్తి గ్రామ రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లాలంటే ఆకేరు వాగు దాటి వెళ్లాలి. వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు వారు పొలాలకు వెళ్లేందుకు సాహసించరు. నీటి ఉధృతి తగ్గిన తర్వాత నడుచుకుంటూ వెళ్తారు. కొంత నీటి లోతు తక్కువైతే ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై నెమ్మదిగా రాకపోకలకు సాగించేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేసింది. కానీ, రహదారి సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతో ఆకేరు వాగు ఉప్పొంగితే తిరిగి మళ్లీ అదే నీటిలో నడిచి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. దీంతో వర్షాకాలంలో కూలీలు వెళ్లేందుకు, ఎరువుల బస్తాలు ఎక్కువ మోతాదులో తీసుకెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. గీత కార్మికులు సైతం తాటిచెట్లను ఎక్కి జీవనం సాగించేందుకు వాగును దాటాల్సిందే. కల్లుతో వాగును దాటడం ఇబ్బందిగా ఉందని చెపుతున్నారు. కోట్ల రూపాయలతో నిర్మించి బ్రిడ్జిని వాడుకలోకి తెస్తే ఇబ్బందులు పోతాయని చెపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి రాకపోకలకు మార్గం సుగమం చేయాలని రైతులు కోరుతున్నారు.



మర్రి యాదవరెడ్డి తల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మర్రి యాదవరెడ్డికి ఎర్రబెల్లి పరామర్శ

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా సోమవారం వారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లు కలిసి వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్నేని రవీందర్‌రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య



సంజీవరావు (ఫైల్)

కాజీపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసై ఓ రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. కాజీపేట రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డేపల్లి పరిమళకాలనీకి చెందిన పురం సంజీవరావు (76) కొంతకాలంగా నిత్యం మద్యం సేవిస్తూ ఇంట్లో గొడవపడుతూ ఆత్మహత్య చేసుకుంటానని భార్యను బెదిరిస్తున్నారు. ఆదివారం రాత్రి వడ్డేపల్లి చెరువు సమీపంలో రైల్వే ట్రాక్‌పై రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించామని, మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

వేధింపులతో వృద్ధుడి బలవన్మరణం

- ఆస్తి కోసం కొడుకు, కోడలు ఒత్తిడితో ఆత్మహత్య
- వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెంలో ఘటన





వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెంలో మల్లేశం మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, (ఇన్‌సెట్‌లో) నాంపెల్లి మల్లేశం (ఫైల్)

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కన్న తండ్రి బలవన్మరణానికి ఓ కుటుంబం కారణమైంది. ఆస్తి కోసం వృద్ధుడిని వేధిస్తూ, నిందిస్తూ చివరకు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకునేలా చేసింది. ఈ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన నాంపెల్లి మల్లేశం(93) - రాధమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు సదానందం, చంద్రమొగిలి, కోటేశ్వర్, ఒక కుమార్తె అమరావతి విజయ ఉన్నారు. అందరికీ వివాహాలు చేసి ఆస్తులను సమ భాగంగా పంచాడు. ఏడెకరాల వ్యవసాయ భూమి ఉండగా, కుమారుల కు రెండెకరాల చొప్పున ఇచ్చి ఎకరం మల్లేశం తనపైనే ఉంచుకున్నాడు. 2021లో భార్య రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో తండ్రిని సాకేందుకు కుమారులు నెలకొకరు వంతుల వారీగా తిండి పెట్టే విధంగా మాట్లాడుకున్నారు.

ఈ తరుణంలో చిన్న కుమారుడు కోటేశ్వర్, అతడి భార్య ఎలేంద్ర వృద్ధుడి పేరుపై ఉన్న వ్యవసాయ భూమి, కొంత నగదు ఇవ్వాలని వేధింపులకు పాల్పడుతున్నారు. దీంతో కొన్ని రోజుల కిందట వృద్ధుడు మల్లేశం పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కొడుకు, కోడలిని స్టేషన్‌కు పిలవగా పెద్ద మనుషుల సమక్షంలో గ్రామంలో మాట్లాడుకుంటామని చెప్పి వెళ్లిపోయారు. తర్వాత మళ్లీ కోడలు వృద్ధుడిని తిట్టడం ప్రారంభించింది. దీంతో మళ్లీ పోలీస్ స్టేషన్ చేరుకుని పోలీసులకు జరిగిన విషయాన్ని చెప్పుకున్నాడు. కానీ, పోలీసులు పట్టించుకోలేదు. దీంతో మనోవేదనకు గురైన వృద్ధుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

కొడుకు, కోడలిపై కేసు

నాంపెల్లి మల్లేశం ఆత్మహత్య కేసులో ఆయన చిన్న కొడుకు కోటేశ్వర్, కోడలు ఎలేంద్రపై కేసు నమోదు చేసినట్లు సోమవారం సాయంత్రం వర్ధన్నపేట ఎస్ఐ చందర్ ప్రకటన విడుదల చేశారు. మల్లేశంను కోటేశ్వర్, ఎలేంద్రలు కొద్దిరోజుల నుంచి ఆస్తికోసం నిత్యం వేధిస్తూ ఉండేవారన్నారు. ఈ క్రమంలో ఈ నెల 13న ఉదయం 10గంటలకు మల్లేశం గడ్డి మందు తాగగా, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి 8.20 గంటలకు మృతి చెందాడు. దీనిపై మృతుడి కుమార్తె అమరావతి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 108 కింది కోటేశ్వర్, ఎలేంద్రపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

వృద్ధుడి వాంగ్మూలం

ఈనెల 13న ఇంట్లో ఉన్న పురుగుల మందును వృద్ధుడు సేవించి నాంపెల్లి మల్లేశం ఆత్మహత్యాయత్నం చేసుకోగా గమనించిన రెండో కుమారుడు చంద్రమొగిలి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించాడు. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. మెజిస్ట్రేట్ ఆస్పత్రికి చేరుకోగా ఆయన ఎదుట వృద్ధుడు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మేజిస్ట్రేట్, పోలీసులు వీడియోలు సైతం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై వృద్ధుడి కుమార్తె విజయను సైతం ప్రశ్నించగా పోలీసులు పట్టించుకోకపోవడం వలనే తన తండ్రి మృతిచెందాడని ఆరోపించింది.

ఎంఆర్‌డీలో ప్రతీ పనికో రేటు

- సర్టిఫికెట్ల జారీలో ఓ జూనియర్ అసిస్టెంట్ చేతివాటం
- ఎంజీఎం అధికారులు దృష్టి పెట్టాలని రోగుల వినతి



ఎంజీఎం మెడికల్ రికార్డ్ డిపార్ట్‌మెంట్

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎంజీఎం ఆస్పత్రి మెడికల్ రికార్డ్ డిపార్ట్‌మెంట్‌లో ఓ జూనియర్ అసిస్టెంట్ ప్రతీ పనికో రేటు చొప్పున వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు జూనియర్ అసిస్టెంట్‌కు యూఎంఆర్‌డీలో శిక్షణలో లేకున్నప్పటికీ ఈ విభాగంలో విధులు కేటాయించడంపై అనుమానాలువ్యక్తం అవుతున్నాయి. పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించి ఈ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ప్రతీ పనికి ఓ రేటుకు చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మెడికల్ లీవ్‌లు, పోలీసు సర్టిఫికెట్లు, సిక్ లీవ్‌లు, వికలాంగుల ట్రైన్ పాస్‌లు, కేస్‌షీట్‌లలో పేర్ల మార్పిడీలాంటి వాటికి ప్రతీపనికి ఓ రేటు చొప్పున వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల పోలీసు శాఖకు చెందిన అధికారిని కూడా ఇదే తరహా మామూలు డిమాండ్ చేయడంతో ఏసీపీ స్థాయి అధికారికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎవరైనా ప్రశ్నిస్తే ఎంజీఎం ఏడీ తనకు దగ్గరి మిత్రుడని బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఇదే విభాగం నుంచి ఓ ఉద్యోగి ఏసీబీకి పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఎల్‌ఐసీ సర్టిఫికెట్ల విషయంలో కూడా ఇదే తరహాలో డబ్బులు గుంజుతున్నట్లు తెలుస్తోంది. సదరు జూనియర్ అసిస్టెంట్ తీరు ఎంఆర్‌డీకి శాపంగా మారింది. లక్షలు ఖర్చుపెట్టి యూఎంఆర్‌డీ విభాగంలో శిక్షణ ఇచ్చిన ఉద్యోగులను పక్కనపెట్టి ఎలాంటి శిక్షణ లేని జూనియర్ అసిస్టెంట్‌కు ఈ విభాగంలో బాధ్యతలు అప్పగించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఎంఆర్‌డీ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ ఆదాతోనే గృహజ్యోతి

200 యూనిట్లు మించి వాడితే మొత్తం చెల్లించాల్సిందే..



వర్ధన్నపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో వచ్చిన అనూహ్య మార్పులతో వేసవికి ముందే ప్రజలు వేడికి తాళలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి తాపం నుంచి రక్షించుకోవడానికి పట్టణ, మండల, గ్రామస్థాయిలో ఏసీలు, కూలర్లు వాడుతుండడంతో మార్చి మొదటివారంలోనే విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. విచ్చలవిడిగా వాడితే గృహజ్యోతి పథకం వర్తించకుండా పోయే ప్రమాదం ఉంది. 200 యూనిట్లకు ఒక్క యూనిట్ అదనంగా వచ్చినా బిల్లు కట్టాల్సిందే. ఒక వైపు వేసవితాపం.. మరోవైపు విద్యుత్ బిల్లుల భారం.. ఒకటి కావాలంటే మరొకటి వదులుకోవాల్సిన పరిస్థితి. దీని నుంచి గట్టెక్కాలంటే విద్యుత్‌ను పొదుపుచేసుకోవడమే మార్గం. అలా అని ఉపకరణాలను పక్కనపడేయకుండా విద్యుత్‌ను పొదుపుగా వాడుకుంటే మేలు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఇంట్లో నిరంతరాయంగా గృహజ్యోతిని వెలిగించవచ్చు.

మన ఇళ్లలో ఇలా చేద్దాం..

మార్కెట్‌లో ఎన్నో కంపెనీల విద్యుత్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఏసీలు, కూలర్లు, ఫ్రిడ్జిలు, ఫ్యాన్లు, ఎల్ఈడీ బల్బులను 1-5 స్టార్లతో విక్రయిస్తారు. వీటిలో 5 స్టార్ రేటింగ్ ఉపకరణాలే విద్యుత్‌ను తక్కువగా ఖర్చు చేస్తాయి. ఐఎస్ఐ మార్కు గల ఉత్పత్తుల వాడకం అన్ని విధాలా సురక్షితమైనది. వీటి వల్ల ప్రమాదాలను నివారించవచ్చు. పాత తీగలుంటే మార్చుకోవడం శ్రేయస్కరం. టీవీని అవసరం లేనపుడు రిమోట్‌తో కాకుండా పూర్తిగా ఆఫ్ చేయాలి. సెల్‌ఫోన్ చార్జింగ్ నిండాక చార్జర్‌ను ప్లగ్ నుంచి తొలగించాలి. బయటకు వెళ్లినా, అవసరం లేదనిపించినా ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేయాలి. కాలానుగుణంగా ఆధునిక సాంకేతికత గల ఫ్రిజ్‌ను మార్చుకుంటే నెలవారి విద్యుత్ వాడకం ఆదా అవుతుంది. అంతేకాకుండా ఏసీలను 24-28 డిగ్రీల మధ్య నడుపుకోవాలి. మార్కెట్‌లో పలు కంపెనీల సింగిల్, డ్యూయల్ ఇన్వెర్టర్ల ఏసీలు అందుబాటులో ఉన్నాయి. నిర్దేశిత ఉష్ణోగ్రతకు వాతావరణం మారగానే ఆటోమెటిక్‌గా ఆఫ్ అయ్యేవాటిని వాడాలి. పాతవాటికి సకాలంలో మరమ్మతులు చేయించాలి. అన్నిచోట్ల ఎల్ఈడీ బల్బులు వినియోగం అత్యుత్తమం.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

ఇళ్లల్లో విద్యుత్ ఆదాకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ సరఫరా అయ్యే తీగలు, ఇంట్లో గదులకు సరఫరా చేసే తీగల్లో గేజ్ అధికంగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువగా ఎల్ఈడీ బల్బులు వినియోగించాలి. నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలు వాడాలి. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడాలంటే ప్రణాళికబద్ధంగా ఉపకరణాలు వినియోగించుకోవాలి. గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- తరుణ్, ఏఈ వర్ధన్నపేట

	సామర్థ్యం (వాట్స్‌లో	వాడకం (రోజులో గంటల్లో)	నెలకు ఖర్చయ్యేది
ఫ్యాన్	60	15	27
టీవీ	100	06	18
ఎల్ఈడీ బల్బు	40	10	01
వాషింగ్ మెషిన్	300	02	18
మిక్సీ/గ్రైండర్	450	01	13
వాటర్ హీటర్	3000	01	20
బోర్ మోటర్	300	01	20
ఏసీ	1500	2-5	90-120

పుస్తకంతో నేస్తం చేద్దాం..

- పుస్తక పఠనంతో ప్రయోజనాలు అనేకం
- వేసవి సెలవులు చిన్నారులకు అనుకూలం
- సెల్‌ఫోన్ పక్కన పెడితే కావలసినంత సమయం
- విద్యార్థుల్లో పరిజ్ఞానం పెంచేందుకు దోహదం





కరీమాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు ప్రతీ ఇంట్లో పుస్తకాలు తప్పకుండా ఉండేవి. నేడు వాటి స్థానంలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు వచ్చేశాయి. సమాజం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా పుస్తకా స్థానాన్ని భర్తీ చేయలేవు. పుస్తకాలు మనకు నేస్తాల్లాంటివి. అందుకే 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో... మంచి పుస్తకం కొనుక్కో' అన్నారు పెద్దలు. 'పుస్తకం హస్తభూషణం' అని వర్ణించారు కవులు. కానీ నేటి సమాజంలో పుస్తకాలు కనుమరుగవుతున్నాయి. పాఠ్య పుస్తకాలు పెరిగిపోయి.. విజ్ఞానం, కథల పుస్తకాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. గ్రంథాలయాలకు వెళ్లి చదువుకునేంత తీరిక, ఓపిక తగ్గిపోతున్న రోజులివి. ఇంటిల్లిపాదీ ఆనందంగా ఒక మంచి పుస్తకాన్ని గురించి మాట్లాడుకునే పరిస్థితి ఎప్పుడో పోయింది. కేవలం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌ల కాలంలో ఉన్నాం మనం. మనసుతో మాట్లాడే నేస్తాలు పుస్తకాలే అనే విషయాన్ని విస్మరించాం. ఈ వేసవిలో అయినా పిల్లలకు మంచి నేస్తాల్లాంటి పుస్తకాలను పరిచయం చేద్దాం. పెద్దలు చెప్పిన మాటను నిజం చేద్దాం..

పుస్తకాలతో తెలివితేటలు

పిల్లలు పెరిగే క్రమంలో తమ చుట్టూ కనిపించే ప్రతీ విషయం మీద ఆసక్తి పెంచుకుంటారు. వాటి గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. తల్లితండ్రులు వివేకవంతులైతే వారి సందేహాలను నివృత్తి చేస్తూ వారికి విషయ పరిజ్ఞానాన్ని అందిస్తారు. లేదంటే వారి అనుమానాలు అలాగే ఉండిపోతాయి. అవి తీరాలంటే పుస్తక పఠనం తప్పనిసరి. పుస్తకాలు చదవడం వల్ల విషయం విజ్ఞానంతో పాటు భాషా పరిజ్ఞానం కూడా పెరుగుతుంది. ప్రతీరోజు నిద్రపోయే ముందు చిన్నారులతో కథల పుస్తకాలు చదివిస్తే భవిష్యత్తులో వారి తెలివితేటలు బాగా అభివృద్ధి చెందుతాయని ఓ అధ్యయనంలో తేలింది. పడుకునే ముందు 20 నిమిషాల పాటు కథల పుస్తకాలు చదివే పిల్లల్లో అక్షరాస్యత శాతం మెరుగుపడుతుంది. చిన్న వయసులో పిల్లలు కథలంటే ఎలాగూ ఆసక్తి చూపుతారు. అలాంటి వారికి కథల పుస్తకాలు చదివే అలవాటు చేయాలని విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు.

అలవాటు చేయండిలా...

పుస్తక పఠనం పిల్లలకు ఎంత తొందరగా అలవాటు చేస్తే అంత మంచిది. బాలల సాహిత్యానికి సంబంధించిన ఆసక్తికర పుస్తకాల ను కూడా చదివించాలి. ఇలా చేయడం వల్ల పిల్లలు తమకు తెలియకుండానే పుస్తకాల పట్ల ఆకర్శితులవుతారు. వారికి ఏమైనా సందేహాలు వస్తే మనమే నివృత్తి చేయాలి. పుస్తక పఠనం ద్వారా కొత్త కొత్త పదాలు నేర్చుకుంటారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పిల్లల వయసుకు తగ్గ పుస్తకాలనే చదివించాలి. అలా కాకుండా ఏదో ఒక పుస్తకం ఇచ్చి చదివించడం అంటే పుస్తక పఠనంపై వాళ్ళకి ఆసక్తి నశించే ప్రమాదం ఉంది.

- పిల్లలను తల్లిదండ్రులు తరుచూ లైబ్రరీకి తీసుకెళుతూ ఉండాలి. అలా చేయడం వల్ల పిల్లల్లో పుస్తకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. పిల్లలను లైబ్రరిల్లో సభ్యులుగా కూడా చేర్పిస్తే ఇంకా మంచిది. దీని వల్ల పిల్లలు కొత్త స్నేహితులను సంపాదించుకోవడమే కాకుండా పుస్తకాలంటే కూడా అమితంగా ఇష్టపడతారు.
- పిల్లల చేత బాలల సాహిత్యంలో మాస్టర్ పీస్‌లుగా చెప్పుకునే పుస్తకాలు చదివించాలి.
- పిల్లల ఆసక్తి తగ్గట్టు పుస్తకాలను చదివించడం వల్ల పిల్లల్లో అభ్యసనా సామర్థ్యం పెరుగుతుంది.
- మంచి పుస్తకాలను పిల్లలకు బహుమతిగా ఇస్తుండాలి. ఇలా చేయడం వల్ల పిల్లలు మెల్లగా పుస్తక పఠనంపై మక్కువ చూపెడతారు. అలాగే తల్లిదండ్రులు కూడా పుస్తకాలు చడవడం వల్ల పిల్లలకు స్ఫూర్తిగా నిలబడతారు. చిన్నప్పటి నుంచి పిల్లలు పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే మంచి తెలివితేటలతో అన్నింటా ముందు వరుసలో ఉంటారు.
- బొమ్మలుండే పుస్తకాలను పిల్లలకు అందిస్తే పిల్లలు అందులోని సారాంశాన్ని తొందరగా అర్థం చేసుకుంటారు. పిల్లల చదువుపై కూడా పుస్తక పఠనం ప్రభావం ఉంటుంది. కథల పుస్తకాలు చదివిస్తుండటం వల్ల తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య ప్రేమ మరింత పెరుగుతుంది.



జేఎన్ స్టేడియంలో పావురాలకు గింజలను ఆహారంగా అందజేస్తున్న వాకర్స్

జేఎన్ఎస్‌కు కపోతాల కళ

- స్టేడియం వద్ద ముచ్చట గొలుపుతున్న పావురాలు
- ఆహారం అందిస్తున్న వాకర్స్

హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ ఔట్ డోర్ స్టేడియం ప్రధాన ప్రాంగణం వద్ద కపోతాలు ప్రతీరోజు ఉదయం సందడి చేస్తున్నాయి. ఉదయం వాకింగ్‌కు వచ్చే వాకర్స్ గేటు ముందుకు వచ్చే సమయంలో కపోతాలు పెద్ద ఎత్తున గుంపులుగా గుమికూడి అలరించడంతో వాటిని చూసి సంబరపడిపోతున్నారు. అక్కడే గేటు ముందు చిరు ధాన్యాలు విక్రయాలు చేయడంతో వాటిని వాకర్స్, పక్షి ప్రేమికులు కొనుగోలు చేసి పావురాలకు అహారంగా అందించడంతో పెద్ద ఎత్తున గుంపులు గుంపులుగా చేరుకొని చిరు ధాన్యాలను స్వీకరిస్తూ, ముచ్చట గొలుపుతున్నాయి. చిరు ధాన్యాలు అందించే వ్యక్తి చేతిపై వాలి మొలకలు, గింజలను ఆరగిస్తూ కనివిందు చేస్తున్నాయి. దీంతో వాకింగ్ వచ్చే వారు కపోతాలకు చిరు ధ్యాన్యాలు అందించి వాటితో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు ఆసక్తిని కనబర్చుతున్నారు. చిన్న పిల్లలు కపోతాలను చూసి వాటితో ఆడుకోవాలను ఆరాటంతో గింజలను చల్లుతూ వాటిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

- వరంగల్ స్పోర్ట్స్

పుణ్యక్షేత్రానికి వెళ్లొస్తూ..

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృత్యువాత

- మరో ముగ్గురి పరిస్థితి విషమం
- హైవేపై లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు
- స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవపూర్ వద్ద ఘటన



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్



ప్రమాదానికి కారణమైన లారీ

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు అతివేగంగా ఢీకొట్టిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం సాయంత్రం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్ పూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన సత్తి రాజేశ్వరరావు - అనంతలక్ష్మిల కుటుంబం హైదరాబాద్‌లోని గాజుల రామారంలో కొన్నేళ్ల కిందట వచ్చి స్థిరపడింది. రాజేశ్వర్‌రావు - అనంతలక్ష్మి దంపతుల కుమారుడు శ్రీను (50), కోడలు రమణకుమారి (40), మనువడు సత్య అరవింద్, మనువరా లు అనూష (22)లు కలిసి సోమవారం ఉదయం కారులో గాజులరామారం నుంచి భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. అక్కడ పూజలు ముగించుకొని సాయంత్రం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. సాయంత్రం 5గంటల సమయంలో మండలంలోని రాఘవపూ ర్ గ్రామ శివారులో ముందువెళ్తున్న లారీని వెనుక నుంచి కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో కారు నడుపుతున్న శ్రీను, ఆయన భార్య రమణకుమారి, కూతురు అనూషలు అక్కడికి అక్కడే మృతి చెందారు. కారులో వెనుక కూర్చున్న రాజేశ్వర్‌రావు, అనంతలక్ష్మి, శ్రీను కుమారుడు సత్య అరవింద్‌లు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కారులో ఇరుక్కొని తీవ్రంగా గాయపడిని రాజేశ్వర్‌రావు, అనంతలక్ష్మి, సత్య అరవింద్‌లను జనగామ ఏరియా అస్పత్రికి తరలించారు. కారులో ఇరుక్కున్న మృతదేహాలను పోలీసులు వెలికితీయడానికి శ్రమించాల్సి వచ్చింది. డ్రైవర్‌సీటులో ఉన్న శ్రీను తలపగిలిపోయి కారులో ఇరుక్కుపోయాడు. పోలీసులు క్రేన్‌ను తీసుకువచ్చి మృతదేహాన్ని వెలికితీయడానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన రాజేశ్వర్‌రావు, అనంతలక్ష్మి, సత్యఅరవింద్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో జనగామ ఏరియా ఆస్పత్రి నుంచి మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న డీసీపీ రాజమహేంద్రనాయక్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. సీఐలు జి.వేణు. ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు వినయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, నరేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు.





తీవ్రంగా గాయపడిన రాజేశ్వర్‌రావు, అనంతలక్ష్మి

ప్రమాదకరంగా మట్టి పెల్లలు





హనుమకొండ భద్రకాళి చెరువునుంచి మట్టి తరలిస్తుండటంతో హంటర్ రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్ సమీపంలో రోడ్డుపై మట్టిదిబ్బలు ప్రమాదకరంగా మారాయి. లారీల ద్వారా తరలిస్తున్న మట్టి.. రోడ్డుపై పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. దీనిని రోడ్డు పైనుంచి తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డుపై ప్రమాదకరంగా మారిన మట్టి పెల్లలు

ఫోటోలు: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ / హనుమకొండ

నన్ను జర బాగు చేయరూ..

- ఎందరికో సమాచారం అందించా..
- ఓ పోస్టు బాక్స్ మనోవేదన

నేనొక పోస్ట్ బాక్స్‌ను. హనుమకొండ బాలసముద్రంలో సుమారు 30 ఏళ్ల కిందట నన్ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ మీకు సేవ చేశాను. ఎన్నో ఉత్తరాలను నాలో భద్రపరిచాను. నా వాళ్ల (సిబ్బంది) చేత మీ వాళ్లకు వేల సంఖ్యలో ఉత్తరాలు అందించాను. అందరి యోగ క్షేమాలు పరస్పరం తెలియపరిచాను. ఎన్నో శుభ, అశుభ కార్యాల సమాచారం అందించాను. ఇప్పుడంటే సెల్‌ఫోన్లు వచ్చాయి. కానీ సుమారు పదిహేనేళ్ల కిందటివరకు మీరు ఎక్కడున్నా.. మీ క్షేమ సమాచారాన్ని మీ కుటుంబ సభ్యులకు అందించింది నేనే. ఎంతోమంది నిరుద్యోగులకు సమాచారం ఇచ్చి ఉద్యోగాలు పొందేందుకు దోహదపడింది నేనే. దేశ, విదేశాల్లో ఉన్న మీ వాళ్ల బాగోగుల సమాచారం ఇచ్చింది నేనే. నేను పంపే ఉత్తరం కోసం మీరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే వారు. అలాంటి నేను ఇపుడు వృద్ధాప్య దశ (శిథిలావస్థ)కు చేరుకున్నాను. నన్ను బాగు చేయించడానికి నా వాళ్ల (అధికారులు) కనికరించడం లేదు. అందరూ ఉన్నా అనాథలా ఉండిపోతున్నాను. దయచేసి మీలో ఎవరైనా నా అవస్థను మా పుట్టింటికి (తపాలా శాఖకు) తెలియజేసి నన్ను బాగుచేయించాలని చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

ప్రేమతో..
మీ పోస్ట్ బాక్స్

- హనుమకొండ టౌన్ (ఆంధ్రజ్యోతి)



బాలసముద్రంలో శిథిలావస్థలో ఉన్న పోస్టు బాక్స్

మండే ఎండలో ఉపశమనం ఎలా..?

- వేసవిలో ఉపాధి హామీ కూలీల కష్టాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు



ఎండలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

వర్ధన్నపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : ఎండల తీవ్రత రోజురోజుకూ ఎక్కువవుతోంది. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఇలాంటి తరుణంలో మట్టి పనులు చేయడం ఉపాధి హామీ కూలీలకు కష్టసాధ్యంగా మారింది. పైగా పని ప్రదేశాల్లో నీడ సౌకర్యం ఉండడం లేదు. ఎవరికి వారే తాగునీటి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అత్యవసర ఔషధాల కిట్లు అందుబాటులో ఉండడం లేదు.

గతంలో ఇలా..

ఉపాధిహామీ పథకంలో గతంలో ఫిబ్రవరి నుంచి మే వరకు కూలీలు చేసిన పనికి 30 శాతం అదనపు భత్యం చెల్లించేవారు. ప్రయాణ, కరువు భత్యం ఖర్చు కింద గడ్డపారకు రూ.10లు, తట్టకు రూ.5లు, ఐదు కిలోమీటర్లకు పైగా దూరం నుంచి వచ్చే వారికి రూ.20లు చొప్పున ఇవ్వాలి. వీటితోపాటు పని ప్రదేశంలో నీడ కల్పించి విశ్రాంతి తీసుకునేలా చూడాలి. రెండేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం వీటిని నిలిపివేయడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎదురయ్యే సమస్యలు ఇవే...

ఎండలో ఎక్కువ సేపు పనిచేయడం వల్ల కూలీలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. పని ప్రదేశాల్లో తాగు నీరు సరిపడా లేకపోవడం వల్ల నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. మధ్యాహ్నం పూట ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. నీడ సౌకర్యం లేకపోవడంతో కూలీలు శారీరకంగా బలహీనమవుతారు. ఎండల వల్ల చర్మ సమస్యలు, అలసట, తలనొప్పివంటివి ఎదురవుతాయి.

స్వీయ జాగ్రత్తలే కీలకం

ఉపాధి పనులకు వెళ్లే కూలీలకు తగినంత నీరు తాగాలి. శరీరం డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి. పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్ ద్రావణం లేదా నిమ్మకాయ నీళ్ల ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండలు ఎక్కువగా ఉన్నపుడు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల వరకు పనిచేయడం మంచిది. పని మధ్యలో చిన్నచిన్న విరామాలు తీసుకోవాలి. శరీరం అలసిపోయినట్లు అనిపిస్తే విశ్రాంతి తీసుకోవాలి. తలనొప్పి, మైకం, వాంతులు, చెమట ఆగిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యుల సహాయం తీసుకోవాలి. బాధిత వ్యక్తిని నీడప్రదేశంలోకి చేర్చి శరీరాన్ని తుడవాలి. ఉప్పు, చెక్కెర కలిపిన ఆహారం లేదా పండ్లు తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి, లవణాలు నిల్వ ఉంటాయి. పని ప్రదేశానికి సమీపంలోని వైద్య కేంద్రం వివరాలు తెలుసుకోవాలి.

ఘనంగా అంబేద్కర్ జయంతి

నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు,

స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల పుణ్యంతోనే తాను ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రి స్థాయికి వెళ్లగలిగానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పీసీసీ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో న్యూ గాంధీ చౌరస్తా వద్ద నుంచి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సెంటర్ వరకు వందలాది మంది కార్యకర్తలతో చేబట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో కడియం పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడారు. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. యూఎన్ఓ అంబేద్కర్ పుట్టిన రోజును ప్రపంచ నాలెడ్జ్ డేగా ప్రకటించారని తెలిపారు. ప్రపంచం మొత్తం అంబేద్కర్‌ను గొప్ప వ్యక్తిగా కీర్తిస్తున్నప్పటికీ బీజేపీకి మాత్రం అంబేద్కర్‌ను గొప్ప వ్యక్తిగా గుర్తించడానికి మనస్సు రావడంలేదన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం పైన దాడులు జరుగుతున్నాయని, రాజ్యాంగాన్ని మార్చాలని, మార్పులు చేయాలని చూస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం దళిత, క్రిస్టియన్ల, ముస్లింల వ్యతిరేఖ పార్టీ అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ ధన్వంతి, మార్కెట్ చైర్ పర్సన్ జూలకుంట్ల లావణ్యా-శిరీష్ రెడ్డి, సీహెచ్ నరేందర్‌రెడ్డి, అంబటి కిషన్‌రాజ్, గన్ను నర్సింహులు, చేపూరి చిరంజీవి, రాపోలు మధుసూధన్ రెడ్డి, తదిరతులు పాల్గొన్నారు.

● స్టేషన్ ఘన్‌పూర్ టౌన్: స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అలాగే డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు కాంగ్రెస్, బీజేపీ, జనసేన, బీఎస్పీ, టీడీపీ తదితర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, దండోరా, దళిత, యువజన, స్వచ్ఛంద, అంబేద్కర్ సంఘాల నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

● పాలకుర్తి: మండలంలోని విష్ణుపురంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, రిటైర్డు ఉపాధ్యాయులు వీరన్న, నర్సింహస్వామి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాలకుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, బీజేపీ, సీపీఎంల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. రాపాక సత్యనారాయణ, కుమారస్వామి, బొబ్బాల అశోక్‌రెడ్డి, పసునూరి నవీన్, శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మారం రవికుమార్, కమ్మగాని శ్రీకాంత్, మాచెర్ల సారయ్య, చిట్యాల సారయ్య, చెరిపల్లి యాదగిరి స్వామి, జలగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

● కొడకండ్ల: కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో, బీజేపీ మండలాధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు వేర్వేరుగా మండలకేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింధె రామోజి ఆధ్వర్యంలో రామవరంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు.

● జఫర్‌గడ్: జఫర్‌గడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ), కూనూరు, తదితర గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో బీజేపీ, సీపీఐ, ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

● దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం స్టేజీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్ల ఆండాలు, బీజేపీ ఆధ్వర్యంలో పెద్దమడూరులోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు పెదగోని రాజు నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేవరుప్పులలోని అంబేద్కర్ విగ్రహానికి అధ్యక్షుడు పడమటింటి నర్సింహా, సీపీఎం ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఆడేపు ఆండాలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● రఘునాథపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్‌మణికంఠ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జై బాపు.జై భీమ్ అంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్‌స్టేషన్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

బీఆర్ఎస్ నాయకులు వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, కొర్ర రాజేందర్, కావటి రాజయ్య, గూడ కిరణ్ కుమార్, మడ్లపల్లి సునీత, తిప్పారపు మమత, రమ్యశ్రీ, తదితరులు నివాళులర్పించారు. టీడీపీ నాయకులు ఎడ్ల మల్లేష్, బొక్క రాంచందర్, ఉమ్మ గోని నర్సయ్య, అడ్డూరి శ్రీనివాస్‌తో పాటు మహాజన సమాజ్ పార్టీ నాయ కులు కొయ్యడ మల్లేష్, సుంచు సురేందర్, జేరిపోతుల సుధాకర్, ఎల్లయ్య ,దయాకర్ తదితరులు నివాళులర్పించారు.

● చిలుపూర్: మహనీయుని జయంతిని పురస్కరించుకుని మండలంలోని చిన్నపెండ్యాల ఎస్సీకాలనీలో అంబేద్కర్ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇల్లందుల సుదర్శన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహ ఏర్పాటు కోసం హైస్కూల్ ఎదురుగా ఉన్న బంగ్లా చౌరస్తా వద్ద స్థలాన్ని పరిశీలించారు. అంబేద్కర్ వర్ధంతి నాటికి మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. జనగామ యాదగిరి, జీడి కోర్నెల్, చుక్క అరున్, గడ్డమీది మహేందర్, ఇల్లందుల ప్రభాకర్, చిలుక రమేష్, అరున్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పల్లగుట్టలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు, చిలు పూర్ గుట్ట దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పార్టీ మం డలాధ్యక్షుడు గడ్డమీది ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నపెండ్యాల, వెంకటాద్రిపేట, మల్కా పూర్, నష్కల్ తదితర గ్రామాల్లో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు హాజరయ్యారు.


స్టేషన్ ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

● జనగామ కల్చరల్ : వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో జనగామలోని ట్రస్టు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విభాగ్ కార్యవాహ గద్దె రమేష్, ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్, ఫకీర్ యాదగిరిరెడ్డి, నరేందర్, వేముల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

● నర్మెట: మండలకేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, సలహాదారుడు వంగ భూపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు, ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

● తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి ఆవిష్కరించారు. అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాత బాలయ్య, మాజీ సర్పంచ్ అర్షుల రమ సంపత్‌రెడ్డి, ఉప సర్పంచ్ బాషబోయిన రాజు, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గద్దల నర్సింగరావు, చిలువేరు లింగం, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, వంగ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు


కొడకండ్లలో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


జనగామలో మజ్జిగ పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


విస్నూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఏసీపీ నర్సయ్య

పంటనష్టాన్ని సమగ్రంగా పరిశీలించండి

ఆర్డీవో డీఎస్ వెంకన్న


ఫతేపూర్‌లో వడగండ్లతో నష్టపోయిన వరిపంటను పరిశీలిస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న

చిలుపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షం కారణంగా నష్టపోయిన పంటనష్టానికి సంబంధించి క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని ఫతేపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి, కృష్ణాజీగూడెం తదితర గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు చేపడుతున్న క్షేత్రస్థాయి సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, రెండ్రోజుల క్రితం కురిసిన అకాల వడగండ్ల వర్షం కారణంగా చేతికందిన వరిపంటలు నేలవాలడంతో పాటు, వడ్లు రాలిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలమేరకు 400ల ఎకరాల దాకా పంటనష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. క్షేత్రస్థాయి సర్వే అనంతరం పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంఏవో ఎమ్డీ నజీరుద్దీన్, ఏఈవోలు బూర్ల నర్సింహులు, గుగులోత్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా పథకం అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భూక్య చందు నాయక్

జనగామ రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. జనగామలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో చందు నాయక్ మాట్లాడారు. అకాల వర్షం వలన నష్టపోయిన వరి ధాన్యం రైతులకు ఎకరానికి రూ. 50,000, కూరగాయలు, మామిడి తోటలు, ఇతర పండ్ల తోటల రైతులకు ఎకరానికి రూ. 1,50,000 ఇవ్వాలని డిమాండ్ చేశా రు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాల న్నారు. సమావేశంలో రాపర్తి సోమయ్య, మాచర్ల సారయ్య, మంగ బీరయ్య, మీట్యా నాయక్, రాజవ్వ, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

కొడకండ్ల ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి) : మండలంలోని నీలిబండతండాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గుగులోత్ నీలా రెండురోజుల క్రితం ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం నీలా చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఆమె తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సింధె రామోజి, నాయకులు డి.జ్యోతి, డి.ఎ.గాంధీ నాయక్, డి.వెంకటేశ్వర్‌రావు, మేటి సోమరాములు, సోమ్లానాయక్, తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ దయాకర్ రావు

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభ పండుగ వాతావరణంలా తలపించాలని అందుకు ప్రతీ ఒక్కరిపై బాధ్యత ఉందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల బీఆర్ఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం ఓ ఫంక్షన్ హాల్‌లో జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఎంతో కష్టపడి ఉద్యమం చేసి సాధించిన ప్రత్యేక తెలంగాణను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిలదీయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాడు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మనకు శ్రీరామ రక్ష అని అన్నారు. కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మెన్ గాంధీనాయక్; బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామ్‌రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్, వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు బస్వ మల్లేశం, సోమనర్సయ్య, యాదగిరి, భిక్షపతి, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల కోసం మన ఆలోచన సాధన సమితి

జనగామ కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బీసీల అభ్యున్నతి కొరకు 'మన ఆలోచన సాధన సమితి' పని చేస్తుందని బీసీ కుల సంఘాల జనగామ జిల్లా సమన్వయకర్త కన్న పరశురాములు అన్నారు. బీసీల కోసం ఈ నెల 15న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని సోమవారం జనగామలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న కటకం నర్సింగరావు నేతృత్వంలో ప్రారంభిస్తున్న 'మన ఆలోచన సాధన సమితి'ని బీసీలు స్వాగతించి సహకరించాలన్నారు. కార్యక్రమంలో బీసీ కులసంఘాల యువ నాయకులు మామిండ్ల ఆంజనేయులు, సిద్దం శివకుమార్, పిట్టల సురేష్, గునిగంటి రామకృష్ణ, గుజ్జుల కుమారస్వామి, కాగితాల అజయ్ సాగర్, నేముల శ్రావణ్, నవీన్‌కుమార్, ఈశ్వర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న పరశురాములు తదితరులు

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఉద్రిక్తత

(5వ పేజీ తరువాయి)

దేవరుప్పుల స్టేజీ దళిత వాడనుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఇంతలో దయాకర్‌రావు కూడా చౌరస్తా ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులు దయాకర్‌రావును చుట్టుముట్టి విగ్రహ ఆవిష్కరణ చేయకుండా నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా కూడా దళిత సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో వచ్చి వారిని నెట్టుకుంటూ దయాకర్‌రావును విగ్రహం వద్దకు తీసుకొచ్చారు. దీంతో ఆయనను పైకి వెళ్లనీయకుండా పోలీసులు మెట్ల వద్ద పోలీసులు అడ్డుకున్నప్పటికీ ప్రతిఘటించారు. ఇంతలోనే దళిత సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహంపై ఉన్న ముసుగు తొలగించి దండ వేయగా, ఉద్రిక్తతల నడుమ కార్యకర్తల సహాయంతో దయాకర్‌రావు విగ్రహంవద్దకు చేరుకుని దండవేసి నినాదాలు చేసి మాట్లాడారు. విగ్రహం వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవటం మంచి పద్ధతి కాదని, వారు తమ తీరు మార్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ రకంగా అణచివేతకు గురిచేస్తోందని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అంబేద్కర్ అందరివాడని రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. మహనేత విగ్రమ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతీ ఒక్కరినీ పేరుపేరునా అభినందిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు బస్వ మల్లేశం, జోగు సోమనర్సయ్య, అబ్బయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యవతను చైతన్యం చేయడమే లక్ష్యం

సంతలో ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

పాలకుర్తి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నాడు. సోమవారం మండల కేంద్రంలోని వారంతపు సంతలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు- అనర్థాలపై ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా యువతకు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దూమపానం, మద్యపానంతో పోలిస్తే డ్రగ్స్ వందల రేట్లు ప్రమాదకరమైనవని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే వారిని మాన్పించడం చాలా కష్టమన్నారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వ్యక్తులు నేరాలకు పాల్పడుతారని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై డ్రగ్స్, గంజాయికి యువతను దూరంగా ఉంచాలని కోరారు. తాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేయడానికే కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. సంతలో కరపత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.


పాలకుర్తిలో సంతలో మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు

భక్తుల గిరి ప్రదక్షిణ

జఫర్‌గడ్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) : భక్తజన వల్లభుడుగా ప్రసిద్ధి చెందిన మండల కేంద్రంలోని శ్రీవేల్పుగొండ లక్ష్మీనర్సింహస్వామి వారి కొండ చుట్టూ సోమవారం భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. మహిమ గల స్వామి వారి కొండ చుట్టూ ప్రతీ నెల శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి జన్మనక్షత్రం పురస్కరించుకుని స్వాతి నక్షత్రం రోజున ఏడాదిగా భక్త జనులు గిరి ప్రదక్షిణ చేస్తూ వస్తున్నారు. సోమవారం జిల్లా నుంచే కాకుండా కరీంనగర్, మంచిర్యాల, హన్మకొండ నుంచి సుమారు వంద మందికి పైగా భక్తులు స్వామి వారి కొండ దిగువన గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద నుంచి కాలినడకన బయలుదేరి.. జఫర్‌గడ్ పెద్ద చెరువు, గంటల గుడి (శివాలయం) మీదుగా వెళ్లి పాతూరులోని పురాతన అనంతపద్మనాభస్వామి, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

కొండ చుట్టూ సుమారు 8 కిలోమీటర్ల దూరం పాటు భక్తులు శ్రీలక్ష్మీనర్సింహస్వామిని కీర్తిస్తూ, జయజయధ్వానాలు చేస్తూ ప్రదక్షిణ గావించారు. స్వామి వారి కృప కటాక్షం కోసం, ప్రజలు సుభిక్షంగా జీవించేలా సల్లంగా చూడాలని ప్రదక్షిణ చేసినట్లు భక్తులు తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్‌ది

డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి

నర్మెట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా సోమవారం మండలకేంద్రంలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింహరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అవహేళన చేసిన మోదీ ప్రభుత్వ విధానాలు కాంగ్రెస్ పాదయాత్రతో ప్రజలకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, గొల్లప ల్లి కుమారస్వామి, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరీదుల యాదయ్య, డీసీసీ కార్య దర్శి భూక్య జయరాం, సలహాదారుడు భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● జఫర్‌గడ్: కాంగ్రెస్ చేపట్టిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఊరూరా కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్ర పటాలు, విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రానికి చేరుకుని భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించి నినాదాలతో హోరెత్తించారు. స్థానిక సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల ఇంచార్జి బెలిదె వెంకన్న, నేతలు అన్నం బ్రహ్మారెడ్డి, బానోత్ రాజేశ్‌నాయక్, అన్నెబోయిన బిక్షపతి, రడపాక సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.


జఫర్‌గడ్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

(5వ పేజీ తరువాయి)

అధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయాలన్నారు. వరి పంటతో పాటు మామిడి, బత్తాయి, సపోటా తదితర పంటలకు కూడా నష్టం జరిగిందన్నారు. అకాల వర్షంతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి రూ 10,000 నష్ట పరిహారం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, తడిసిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, నాయకులు బోల్లం శారధ, బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, నిమ్మల స్వామి, దేవునూరి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలకు అధికారుల గైర్హాజరు

షోకాజు నోటీసులు జారీ చేసిన అదనపు కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న వింగ్ అధికారులు, సిబ్బంది సోమవారం బల్దియాలో జరిగిన అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలకు గైర్హాజరు కావడంతో 37 మంది అధికారులపై చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల ముందే అంబేద్కర్ జయంతి వేడుకలకు అందరు తప్పకుండా హాజరు రావాలని కమిషనర్ కార్యాలయం నుంచి సర్క్యులర్ జారీ చేసినా కొందరు అధికారులు ఖాతరు చేయక పోవడంతో విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. దీంతో అదనపు కమిషనర్ ఈసంపెల్లి జోనా విచారణ చేసిన అనంతరం 37 మంది ఉన్నతాధికారులు, సిబ్బందికి షోకాజు నోటీసులు జారీ చేశారు. ప్రధానంగా ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, ఫైర్, సర్కిల్ కార్యాలయాల అధికారులు, రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీ చేశారు. బల్దియా సీ-1 సెక్షన్ అధికారి రావుల ఆనంద్ గైర్హాజరైన అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేశారు.